సాక్షి
డా. బి ఆర్ అంబేడ్కర్ కోనసీమ

ఆదివారం । 1 । జనవరి । 2023



నిత్యాన్నదాన పథకానికి విరాళం


అన్నవరం: సత్యదేవుని నిత్యాన్నదాన పథకానికి ఇండ్ల నారాయణ(కావలి) రూ.1,11,116 విరాళంగా శనివారం సమర్పించారు.



ఏడు ప్రదక్షణల హుండీలో విరాళం

ఆత్రేయపురం వాడపల్లి శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ఏడు ప్రదక్షణల హుండీలో శనివారం ఉండమట్ల నాగేశ్వరరావు(మూలస్థానం) రూ.55 వేలు సమర్పించినట్లు ఈవో తెలిపారు.

10.25 అడుగులకు నీటిమట్టం



ధవళేశ్వరం: కాటన్ బ్యారేజీ వద్ద గోదావరి నీటిమట్టం శనివారం రాత్రి 10.25 అడుగులకు చేరింది. డెల్టా కాలువలకు శనివారం 9,850 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. తూర్పు 2,900, సెంట్రల్ 1,900, పశ్చిమ డెల్టాకు 5,050 క్యూసెక్కుల చొప్పున వదిలారు.

న్యూస్‌రీల్

వాడపల్లి వెంకన్నకు రూ.12.83 లక్షల ఆదాయం



పూర్ణాలంకారంలో వాడపల్లి వేంకటేశ్వరస్వామి

ఆత్రేయపురం: కోనసీమ తిరుపతిగా ఖ్యాతికెక్కిన వాడపల్లి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి శనివారం భక్తుల నుంచి రూ.12,83,502 ఆదాయం సమకూరింది. స్వామివారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించారు. ధనుర్మాసాన్ని పురస్కరించుకుని అర్చకులు ప్రత్యేక పూజలు, తిరుప్పావై తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఆలయాన్ని ప్రత్యేక పుష్పాలతో అందంగా అలంకరించారు. 'ఓం నమో వేంకటేశాయ' అంటూ పూలతో చేసిన అలంకరణ వద్ద భక్తులు సెల్ఫీలు తీసుకునేందుకు ఎగబడ్డారు. మండలంలోని మరో ప్రసిద్ధ పుణ్య క్షేత్రం ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి ఆలయంలో కూడా ధనుర్మాస ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆత్రేయపురం శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు.

ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



ఎంపీ అనురాధ

అల్లవరం: కొత్త సంవత్సంలోకి అడుగు పెడుతున్న బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలు, భోగభాగ్యాలు పొందాలని, అద్భుత విజయాలు సాధించాలని ఎంపీ చింతా అనురాధ ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా సుపరిపాలన అందిస్తోందని, గతంలో ఎన్నడూ చూడని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. కొత్త సంస్కరణలకు 2023 నాంది కావాలన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

బాలబాలాజీకి రూ.1.28 లక్షల ఆదాయం



బాలబాలాజీ స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

మామిడికుదురు: అప్పనపల్లి శ్రీ బాలబాలాజీ స్వామి ఆలయం శనివారం భక్తులతో కోలాహలంగా మారింది. స్వామి వారి పాత, కొత్త ఆలయాల వద్ద భక్తులు సందడి చేశారు. వేదమంత్రాలు, భక్తుల గోవిందనామోచ్చారణల నడుమ స్వామి వారి నిత్య కల్యాణోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తులు పవిత్ర వైనతేయ గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించారు. ఆలయం చుట్టూ ఏడు ప్రదక్షిణలు చేశారు. స్వామి వారికి వివిధ సేవల ద్వారా రూ.1.28 లక్షల ఆదాయం వచ్చింది. లడ్డూ ప్రసాదం, దర్శనం టికెట్ల విక్రయం ద్వారా రూ.87,140, నిత్యాన్నదానం ట్రస్టుకు విరాళాలుగా రూ.41,781 సమకూరాయి. స్వామి వారిని 2,285 మంది దర్శించుకున్నారు. 1,836 మందికి అన్నదానం చేశామని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ చిట్టూరి రామకృష్ణ, ఈఓ ఎంకేటీ నాగవరప్రసాద్ తెలిపారు.

ముంగండలో 4 నుంచి రుగ్వేద మహాసభలు

పి.గన్నవరం: ముంగండ చింతామణి గణపతి మందిరంలో జనవరి 4 నుంచి 6వ తేదీ వరకూ సంపూర్ణ రుగ్వేద సంహిత పారాయణ, వేద విద్వత్ మహాసభలు నిర్వహిస్తున్నట్టు శ్రీ అశ్వలాయన మహర్షి రుగ్వేద పరిషత్ అధ్యక్ష, కార్యదర్శులు గోదావరి వెంకట సుబ్బారావు, చెరుకూరి వెంకట సుబ్రహ్మణ్య ప్రసాద్ శనివారం తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్రం నలుమూలల నుంచీ వేద విద్వాంసులు పాల్గొంటారన్నారు. వేద రక్షకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పరిషత్ సహ కార్యదర్శి గంటి సుబ్రహ్మణ్యశాస్త్రి కోరారు.

మనసు మురిసేలా.. కళ్లు చెదిరేలా..

SUNDAY SPECIAL

- మంత్రముగ్ధుల్ని చేస్తున్న కోలాట ప్రదర్శన
- ప్రదర్శనతో కట్టిపడేస్తున్న కళాకారులు
- అపురూప కళారూపానికి టీటీడీ దాస సాహిత్య ప్రాజెక్టు ఊపిరి
- వేలాది మందికి శిక్షణ



వెంకన్న గాలిగోపురం సాక్షిగా బాలికల కోలాట నృత్యోత్సాహం

సాక్షి అమలాపురం: ప్రజల జీవితాలతో పెనవేసుకుపోయిన అనేకానేక జానపద కళారూపాల్లో కోలాట నృత్యం ఒకటి. ఒకనాటి గ్రామీణ, పట్టణ ప్రజలకు అందుబాటులో ఉన్న వినోదాల్లో ఇదొకటి. ప్రతి పల్లెలో సాయంత్రం నుంచి రాత్రి పొద్దు పోయే వరకూ కోలాం ప్రదర్శిస్తూండే వారు. దేవుని పల్లకీతో వీధుల్లో తిరిగి ప్రతీ ఇంటి ముందూ కోలాటాన్ని భక్తిభావంతో ప్రదర్శించేవారు. తీర్థాలు, జాతరలు, దేవుళ్ల ఉత్సవాలు.. ఊరేగింపుల్లో కోలాట నృత్యం తప్పనిసరి. టీవీలు వచ్చిన తరువాత వీటి ఉనికి తగ్గిపోతున్నా.. ఇప్పటికీ పెద్దల్నీ.. పిల్లల్నీ కోలాటం ఆకట్టుకుంటూనే ఉంది. ఉనికి కోల్పోతున్న ఈ అపురూప కళారూపానికి తిరుమల తిరుపతి దేవస్థానం దాస సాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యాన హరే శ్రీనివాస నిత్య కోలాట భజన మండలి దీనిని కొనసాగిస్తోంది. పిల్లలకు, యువతీ యువకులకు శిక్షణ ఇస్తూ కోలాటానికి జీవం పోస్తోంది.

సుదీర్ఘ చరిత్ర

- కోలాటానికి సుదీర్ఘ చరిత్ర ఉంది. 'పండితారాధ్య చరిత్ర'లో పాల్కురికి సోమనాథుడు అనేక జానపద కళారూపాలను వర్ణిస్తూ కోలాటాన్ని 'కోలాట గొడియ' అని పేర్కొన్నాడు. విజయనగర సామ్రాజ్య కాలంలో కోలాటం ఒక వెలుగు వెలిగిందని పెద్దలు చెబుతారు. విజయనగర శిథిలాల్లో, శ్రీశైల దేవాలయ గోపురాలపై కోలాట నర్తకీమణుల శిల్పాలు ఉన్నాయంటారు.
- కోలాటానికి ఉపయోగించే చిడతల తయారీకి చేవ కలిగిన బిల్లుడు, చంద్ర, వేప, రేల, టేకు, ఏగిస తదితర జాతుల చెట్ల కర్రలను ఎంచుకుంటారు. వాటిని సరైన సైజులో కోసి, చక్కగా చిత్రీ పట్టి, పిడి వద్ద అందెలు, కోల చివర గజ్జెలనూ ఏర్పాటు చేస్తారు.
- కోలాటం ఆడేటప్పుడు వచ్చే ధ్వని మధురంగా వుంటుంది. ఆటగాళ్లందరూ కాళ్లకు గజ్జెలు కట్టుకుని, పాటకు లయబద్ధంగా ప్రదర్శన చేస్తారు.

అలాగే కోలాట బృందం మధ్యలో వాయిద్యకారులుంటారు. డోలక్, హార్మోనియం, తప్పెట, తాలు వంటివి కూడా వినియోగిస్తారు. పల్లెల్లో రైతులు, శ్రామికులు తమ రోజువారీ వ్యవసాయ, ఇతర పనులు ముగించుకుని సాయంత్రానికి ఇళ్లకు చేరుకుంటారు. వారు రాత్రి భోజనాలు చేసిన తరువాత కోలాట కళాకారులు తమ ప్రదర్శనలు ప్రారంభిస్తారు.

ఎన్నో రకాలు

కోలాట ప్రదర్శనలో పలు రకాలున్నాయి. ఒక్కోదానికి ఒక్కో గుర్తింపు.

బిందెల కోలాటం : గోపికలు శ్రీకృష్ణుని ముందు చేసిన నృత్యానికి రూపం.

మురళీ కోలాటం : శ్రీకృష్ణుడు గోపాలకులతో ఆడిన ఆటలు.



జెండాల కోలాటం : ఆంజనేయ స్వామి లంకా దహనానికి రూపం.

పాము కోలాటం : సుబ్రహ్మణ్యస్వామికి నృత్య రూపం.

హారతి కోలాటం : లోకం సుభిక్షంగా ఉండేందుకు నిర్వహించే నృత్యరూపకం.

జడ అల్ల కోలాటం : తిరుపతిలో అమ్మవారి జడలను పోలేటట్టు ఉండే నృత్యరూపకం.

కోలాటాన్ని తొలి రోజుల్లో పురుషులు చేసేవారు. తరువాత మహిళలు కూడా నేర్చుకున్నాక ఈ కళారూపం కొత్త కళను సంతరించుకుంది.

టీటీడీ దాస సాహిత్య ప్రాజెక్టు ప్రోత్సాహం

కోలాటానికి టీటీడీ దాస్య సాహిత్య ప్రాజెక్టు ప్రోత్సాహమిస్తోంది. ప్రాజెక్టు కన్వీనర్ పగడాల ఆనంద తీర్థాచార్యులు ఆధ్వర్యాన గడచిన నాలుగు దశాబ్దాలుగా రాష్ట్రంలో 8 వేల కోలాట భజన కేంద్రాలు ఏర్పాటు చేశారు. కన్నడ నాట పురందరదాసు సంకీర్తనలు గ్రామగ్రామానా వినిపించాలనే ఉద్దేశంతో ఈ ప్రాజెక్టు ప్రారంభించారు.



కోలాట నృత్య ప్రదర్శనకు సిద్ధమవుతున్న బాలిక

వృత్తి ఫొటోగ్రఫీ.. ప్రవృత్తి కోలాటం

పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం సమీపంలోని ప్రత్తిపాడుకు చెందిన బి.ఈశ్వర్ కోలాట నృత్యాన్ని ఇప్పటి వరకూ వందల మందికి నేర్పించాడు. చిన్నప్పుడు నేర్చుకున్న కోలాటం కళకు అంకితమైపోయాడు. ఒకవైపు ఫొటోగ్రఫీ వృత్తిలో ఉంటూనే.. మరోవైపు పట్టణాలు, పల్లెలకు వెళ్తూ కోలాటం నేర్పుతున్నాడు. ఇప్పటి వరకూ 50కి పైగా కోలాట భజన బృందాలకు శిక్షణ ఇచ్చారు. వీటిలో 70 నుంచి 100 మంది వరకూ శిక్షణ పొందిన వారున్నారు. తాజాగా అమలాపురంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం వద్ద ఈశ్వర్ కోలాటం నేర్పుతున్నాడు. అంబాజీపేట మండలం పుల్లేటికుర్రు, అయినవిల్లి మండలం నల్లచెరువు, అమలాపురం పట్టణం, కామనగరువు వంటి ప్రాంతాల నుంచి పిల్లలు, యువతీయువకులు, మహిళలు 200 మంది వరకూ ఇక్కడ కోలాటంలో శిక్షణ పొందుతున్నారు. పర్వదినాలు, ఇతర ప్రధాన రోజుల్లో ఆలయం వద్ద వీరు నిర్వహిస్తున్న కోలాట నృత్య ప్రదర్శన భక్తులను, వీక్షకులను మంత్రముగ్ధులను చేస్తోంది.

నేను కూడా వదిలేస్తే ఎలా?



చిన్ననాటి నుంచీ కోలాటం నేర్చుకుంటున్నాను. ఈ కళ అంటే మక్కువ. దీనిని నలుగురికీ నేర్పాలి.. అందరికీ పంచాలన్నదే లక్ష్యం. నేను కూడా వదిలేస్తే ఎలా? ఈ కళకు నా వంతు సేవ చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నాను. టీటీడీ దాస సాహిత్య ప్రాజెక్టు మాకు ప్రోత్సాహమిస్తోంది.

– జి.ఈశ్వర్



అమలాపురం శ్రీ, భూ సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో కోలాట ప్రదర్శన



బిందెల కోలాటానికి ఏర్పాటు

ఆశల హరివిల్లు

- నూతన సంవత్సరానికి ప్రజల స్వాగతం
- 2023లో అభివృద్ధి వైపు మరింతగా అడుగులు
- కొత్త ప్రాజెక్టులు పట్టాలెక్కాలని ఆకాంక్ష



సాక్షి ప్రతినిధి, కాకినాడ: సుమారు మూడున్నరేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రజలకు నవ జీవనాన్ని అందిస్తున్నాయి. 2022లో జిల్లాల పునర్విభజన తరువాత ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ప్రగతి దిశగా అడుగులు ఎంతో వేగంగా పడుతున్నాయి. ఇంతవరకూ జరిగిన ప్రగతిని గుర్తు చేసుకుంటూ.. విభజన అనంతరం ఏర్పడిన మూడు జిల్లాల్లో కొత్త సంవత్సరంలో సాకారం కానున్న అభివృద్ధి, పారిశ్రామిక ప్రగతి, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రజలు గంపెడాశలు పెట్టుకున్నారు. కొత్త సంవత్సరం కూడా మరింత మేలు చేసి, తమ ఆశలను సాకారం చేయాలని ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారు. అదే ఆకాంక్షతో నూతన సంవత్సరం-2023కు స్వాగతం పలికారు.

కోనసీమలో కొత్త ప్రాజెక్టులు

- కొత్త సంవత్సరంలో పలు కొత్త ప్రాజెక్టులు పట్టాలెక్కుతాయని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ప్రజలు ఆశిస్తున్నారు.
- రూ.1650 కోట్లతో తలపెట్టిన మెగా వాటర్ గ్రిడ్‌కు ప్రభుత్వం ఇప్పటికే పచ్చజెండా ఊపింది. తూర్పు, మధ్య డెల్టాల్లోని 30 మండలాల పరిధిలోని 28 లక్షల మంది దాహార్తి తీర్చే ఈ ప్రాజెక్టు కొత్త సంవత్సరంలో సాకారం కానుందని ఎదురు చూస్తున్నారు.
- ఏటిగట్లు (టైడల్ బ్యాంక్) పటిష్టపరచడం కూడా ఈ జిల్లా ప్రజలకు మరో ముఖ్యమైన ప్రాజెక్టు. అల్లవరం మండలం ఓడలరేవు నుంచి ఎస్.యానాం వరకూ సుమారు రూ.30 కోట్లతో దీనిని ప్రతిపాదించారు. దీని ద్వారా బలహీనంగా ఉన్న 20.50 కిలోమీటర్ల ఏటిగట్లకు మహర్దశ పట్టనుందంటున్నారు.
- **కోనసీమ జిల్లాలో తొలిసారిగా రూ.71.37 కోట్లతో నాలుగు ఎంఎస్ఎంఈ యూనిట్లు ఏర్పాటు కానున్నాయి. వీటి ద్వారా 2,606 మందికి స్వయం ఉపాధి లభించనుంది.**
- **వశిష్ట నదీపాయపై ఊడుమూడిలంక వంతెన** నిర్మాణం 4 లంక గ్రామాల్లోని 4 వేల మందికి దశాబ్దాల కల. వరదల సమయంలో ఇచ్చిన మాట మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దీనిని సాకారం చేస్తున్నారు. ఇప్పటికే రూ.49.50 కోట్లు మంజూరు చేశారు. టెండర్ల ప్రక్రియ పూర్తి చేయించారు. ఇది కొత్త సంవత్సరంలో సాకారం కానుందని భావిస్తున్నారు.
- అమలాపురం మండలం కామనగరువు - సమనస మధ్య 50 ఎకరాల విస్తీర్ణంలో రూ.450 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే 15 శాతం పనులు పూర్తయ్యాయి. 2023లో ఈ కళాశాల ప్రారంభోత్సవం జరిగి, 100 మెడికల్ సీట్లు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

'తూర్పు'న ప్రగతి ఉషోదయం

- కొత్త సంవత్సరంలో నవ్య తూర్పు గోదావరి ప్రగతి కూడా సరికొత్త పుంతలు తొక్కనుంది.
- జిల్లా కేంద్రం రాజమహేంద్రవరంలో రూ.470 కోట్లతో 32 ఎకరాల్లో ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణం ఇప్పటికే చేపట్టారు. ఈ పనులు కొత్త సంవత్సరంలో పూర్తవుతాయన్నది అంచనా. ఈ కాలేజీ ద్వారా 150 మెడికల్ సీట్లు అందుబాటులోకి రానున్నాయి. ఇప్పుడున్న జిల్లా ప్రభుత్వాసుపత్రిలో 430 పడకలు అందుబాటులోకి ఉండగా, మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి కొత్త సంవత్సరంలో ఆవిష్కృతం కానుంది.
- నవరత్నాలు – పేదలందరికీ ఇళ్ల పథకం కింద రాజానగరం మండలం వెలుగుబంద గ్రామం వద్ద 284 ఎకరాల్లో 13,069 మంది పేదలకు పట్టాలు ఇచ్చారు. ఇక్కడ కొత్త సంవత్సరంలో 6,156 మందితో జగనన్న మెగా టౌన్‌షిప్ సాకారమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.
- కాతేరు – సీతానగరం మధ్య 20 కిలోమీటర్ల రోడ్డు దీర్ఘకాలంగా అధ్వానంగా ఉంది. ఈ రహదారిని రూ.70 కోట్లతో నాలుగు లేన్లుగా విస్తరిస్తున్నారు. ఈ పనులు కొత్త సంవత్సరంలో పూర్తి చేయనున్నారు.
- మోరంపూడి సెంటర్ వద్ద ప్రమాదభరితంగా ఉన్న జాతీయ రహదారిపై తలపెట్టిన ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులు కొత్త సంవత్సరంలో వేగం అందుకునేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

తీరంలో ప్రగతి కిరణాలు

- కాకినాడ జిల్లాలో ప్రభుత్వ రంగంలో యాంకరేజ్ పోర్టు, తొండంగి మండలం పెరుమాళ్లపురంలో రూ.2,500 కోట్లతో అరబిందో గ్రూప్ చేపడుతున్న కాకినాడ గేట్‌వే పోర్టు లిమిటెడ్ (కేజీపీఎల్) తీరానికి మణిహారాలు కానున్నాయి.
- రూ.100 కోట్లతో ఆధునీకరిస్తున్న యాంకరేజి పోర్టు నిర్మాణంతో 30 వేల మంది కార్మికులకు ఉపాధి లభించనుంది.
- రూ.422 కోట్లతో చేపట్టిన ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ కూడా ఈ ఏడాది పూర్తవుతుందని భావిస్తున్నారు. 2,500 బోట్ల నిలుపుదల సామర్థ్యంతో ఏర్పాటవుతున్న ఈ హార్బర్‌లో రెండు ఐస్ ఫ్యాక్టరీలు, రెండు కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు చేస్తున్నారు. తమకు ఇది కొండంత అండగా నిలుస్తుందని 50 కుటుంబాలు ఆశపడుతున్నాయి.
- దేశంలోనే ప్రతిష్టాత్మక ఐఐఎఫ్‌టీకి కాకినాడలో శాశ్వత క్యాంపస్ ఏర్పాటైంది. కేఎస్ఈజెడ్‌లో ప్రభుత్వమిచ్చిన 25 ఎకరాల్లో ఈ క్యాంపస్‌కు సొంత భవనాలు ఏర్పాటు కావాలని విద్యార్థులు కోరుకుంటున్నారు.
- తొండంగిలో 2 వేల ఎకరాల్లో ఏర్పాటయ్యే బల్క్ డ్రగ్ పార్క్ ఈ ఏడాది పట్టాలెక్కుతుందని యువత ఆశపడుతోంది.
- ఏలేరు సాగునీటి వ్యవస్థ ఆధునీకరణకు మొదటి విడత రూ.132 కోట్లు, రెండో విడతకు రూ.150 కోట్లు మంజూరు చేస్తున్నట్లు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు. దీనికి డిసెంబర్ 30న శంకుస్థాపన చేసి, రైతుల్లో ఆనందం నింపారు.
- ఏలేరు – తాండవ అనుసంధాన ప్రాజెక్టు కొత్త ఏడాది పట్టాలెక్కాలని రైతులు ఆశిస్తున్నారు.
- కాకినాడ సాంబమూర్తినగర్‌లో రూ.100 కోట్లతో చేపట్టిన 100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రి ప్రారంభానికి పక్కా ప్రణాళికతో అడుగులు పడుతున్నాయి.

మరింత ఉత్సాహంగా అభివృద్ధి



సాక్షి అమలాపురం: భగవంతుని ఆశీస్సులతో కొత్త సంవత్సరంలో జిల్లా అభివృద్ధిపై ఉత్సాహంగా, ఉత్తేజంగా పని చేయాలని నిర్ణయించుకున్నట్టు కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. గత ఏప్రిల్‌లో ఉగాది పండగ నాడు కొత్త జిల్లా ఏర్పడిందని, అప్పటి నుంచీ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల విషయంలో జిల్లాను ముందుకు తీసుకు వెళ్తున్నామని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కరోనా బీఎఫ్–7 వేరియంట్ వ్యాప్తి నేపథ్యంలో జిల్లావాసులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

మరిన్ని సదుపాయాల కల్పనే లక్ష్యం



కొత్తగా ఏర్పడిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పూర్తి స్థాయి అభివృద్ధి సాధించేందుకు మరిన్ని మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెడతాను. కొత్త సంవత్సరంలో ఇదే నా అజెండా. ముఖ్యంగా జిల్లా కేంద్రం అమలాపురంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ఈదరపల్లి వంతెన, నల్ల వంతెన, ఎర్ర వంతెన వద్ద.. వాటికి తోడుగా రెండో వంతెనల నిర్మాణాలకు ఈ ఏడాది నాంది పలికేలా చర్యలు చేపడతాను. కరోనా వంటి రుగ్మతలకు తావు లేకుండా జిల్లా ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంతో.. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు.

– పినిపే విశ్వరూప్, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి

ప్రజలకు మరింత రక్షణ



జిల్లా ప్రజలకు కొత్త సంవత్సరంలో రక్షణ, ప్రశాంత జీవనానికి మరింత భరోసా కల్పిస్తాం. ముఖ్యంగా మహిళలు, ఆడపిల్లలకు పోలీసు శాఖ రక్షణగా నిలుస్తుంది. ఒకరు లేదా కొందరి వినోదం మిగతా వారికి అసౌకర్యం కాకూడదు. ఈ విషయాన్ని ఈ కొత్త సంవత్సరం నుంచైనా అలాంటి వారు గుర్తుంచుకోవాలి. ఎవరికి వారు ఆ జాగ్రత్తలు తీసుకుంటే పోలీసు కేసులు చాలా వరకూ తగ్గుతాయి. ఇప్పటికే చోరీలు, హత్యల వంటి నేరాలు తగ్గుముఖం పట్టాయి. కొత్త సంవత్సరంలో కూడా అన్ని రకాల నేరాలకూ కళ్లెం వేసేందుకు పోలీసు శాఖ అహర్నిశలూ పని చేస్తుంది. అందరూ ఆనందంగా ఉండాలి. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు.

– సీహెచ్ సుధీర్‌కుమార్‌రెడ్డి, జిల్లా ఎస్పీ

ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

అల్లవరం: ఆర్టీసీ బస్సు ఢీకొని గోడి గ్రామానికి చెందిన రుద్రరాజు లక్ష్మీనరసింహరాజు (65) మృతి చెందారు. స్థానికుల కథనం ప్రకారం.. లక్ష్మీనరసింహరాజు శనివారం తన కారును అల్లవరంలో నిలిపి, ఓ పని నిమిత్తం బోడసకుర్రు మేకల కాలువ వంతెన వద్ద బంటుమిల్లి రాజుతో కలసి మోటార్ సైకిల్‌పై వెళ్లారు. ఇద్దరూ తిరిగి అల్లవరం తిరిగి వస్తుండగా కోడూరుపాడు ఆకులవారి మెరక వద్ద వారి మోటార్ సైకిల్‌కు ఆర్టీసీ బస్సు తగిలింది. దీంతో బైక్ అదుపు తప్పి, లక్ష్మీనరసింహరాజు రోడ్డుపై పడిపోయారు. తలకు తీవ్ర గాయాలై, అపస్మారక స్థితిలో ఉన్న ఆయనను పేరూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ లక్ష్మీనరసింహరాజు మృతి చెందారు. ఈ ప్రమాదంలో మోటార్ సైకిల్ నడుపుతున్న బంటుమిల్లి రాజు స్వల్పంగా గాయపడ్డారు. అల్లవరం పోలీసులు కేసు నమోదు చేశారు.





500 సంవత్సరాల క్యాలెండర్‌ను చూపిస్తున్న రిటైర్డ్ టీచర్ శ్రీరాములు

5 శతాబ్దాల క్యాలెండర్

రామచంద్రపురం రూరల్: కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని విశ్రాంత ఉపాధ్యాయుడు 500 సంవత్సరాలకు కలిపి ఒకే క్యాలెండర్ తయారు చేశాడు. రామచంద్రపురంలో నివసిస్తున్న రాయుడు శ్రీరాములు 2005లో కపిలేశ్వరపురం మండలం వాకతిప్పలో ప్రధానోపాధ్యాయుడిగా రిటైరయ్యారు. 1901 నుంచి 2,400 వరకూ సంవత్సరాలకు వృత్తాకారంలో ఆయన ఈ క్యాలెండర్ రూపొందించారు. దీని ఆధారంగా ప్రస్తుతంతో పాటు భవిష్యత్ సంవత్సరాల్లో ఏ తేదీ ఏ వారం వస్తుందో ఈ క్యాలెండర్ ఆధారంగా చెప్పవచ్చన్నారు.

పేదల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేయాలి

- జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు
- అవిభక్త 'తూర్పు' ఎంపీడీఓలతో సమీక్ష



సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు

కాకినాడ సిటీ: పేదల సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేయాలని అధికారులను జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు ఆదేశించారు. పాలనా పరమైన అంశాలు, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అవిభక్త తూర్పు గోదావరి జిల్లాలోని 62 మంది ఎంపీడీఓలు, పరిపాలనాధికారులతో శనివారం జెడ్పీ సమావేశ మందిరంలో ఆయన సమీక్ష నిర్వహించారు. ఉద్యోగులందరూ ప్రభుత్వంలో భాగమేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాలు, సంక్షేమ పథకాలు, పింఛన్ల పంపిణీ, రేషన్ కార్డుల మంజూరు వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. జెడ్పీ సీఈఓ ఎన్‌వీవీ సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్పీ డిప్యూటీ సీఈఓ ఎ.రమణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ముక్కోటి కాంతులు

- ముస్తాబైన ఆలయాలు
- రేపు ఉదయం 5 నుంచి ఉత్తర ద్వార దర్శనాలు

ద్వారకా తిరుమల: ముక్కోటి (వైకుంఠ) ఏకాదశి పర్వదినానికి ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని ఆలయాలు ముస్తాబయ్యాయి. ఆయా ఆలయాల్లో భక్తులకు సోమవారం తెల్లవారుజామున 5 గంటల నుంచి ఉత్తర ద్వార దర్శనాలు కల్పించనున్నారు. శ్రీవారి గిరి ప్రదక్షిణ, ముక్కోటి ఏకాదశి వేడుకలకు ద్వారకా తిరుమల దివ్యక్షేత్రం సర్వాంగసుందరంగా ముస్తాబైంది. ఆలయ పరిసరాలు, రాజగోపురాలు విద్యుద్దీప కాంతుల్లో మెరిసిపోతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామివారి గిరి ప్రదక్షిణ అట్టహాసంగా జరగనుంది. శ్రీవారి పాదుకా మండపం వద్ద మధ్యాహ్నం 2.30 గంటలకు గిరి ప్రదక్షిణ ప్రారంభం కానుంది. అలాగే ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం తెల్లవారుజామున 5 గంటల నుంచి భక్తులకు శ్రీవారి ఉత్తర ద్వార దర్శన భాగ్యం కలగనుంది. ఉచిత దర్శనం, రూ.100, రూ.200 టికెట్ల ద్వారా వెళ్లే వారు.. పార్కింగ్ ప్రదేశంలోని జంట గోపురాల ప్రాంతంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్యూలైన్ల గుండా వెళ్లాలి. వీరు ఉత్తర రాజగోపురం మీదుగా ఆలయంలోకి ప్రవేశిస్తారు. రూ.300 టికెట్ల వారు వీఐపీ లాంజ్ పక్కన ఏర్పాటు చేసిన క్యూలైన్ గుండా వెళ్లాలి. వీరు దక్షిణ రాజగోపురం మీదుగా ఆలయంలోకి ప్రవేశిస్తారు. వీఐపీలు, వీవీఐపీలు పడమర రాజగోపుర ప్రాంతంలోని పాత కేశఖండన శాల వద్ద నుంచి ఏర్పాటు చేసిన క్యూలైన్ గుండా ఆలయంలోకి వెళ్తారు. ఆలయంలోని భక్తులు తూర్పు రాజగోపురం మీదుగా బయటకు వెళ్తారు. దర్శనం టికెట్లను క్యూలైన్లలోనే విక్రయిస్తారు. ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యూలైన్లలో ప్రతి 50 మీటర్లకు ఒక అత్యవసర మార్గం ఏర్పాటు చేశారు.

రేపు శ్రీవారి నిజరూప దర్శనం

ముక్కోటి ఏకాదశి ముందు రోజు సాయంత్రం నుంచి స్వామివారు నిజరూపంలో దర్శనమివ్వడం ఆనవాయితీ. ఈ క్రమంలోనే ఆదివారం సాయంత్రం నుంచి భక్తులకు శ్రీవారు నిజరూప దర్శనమివ్వనున్నారు. గిరి ప్రదక్షిణ పూర్తయిన అనంతరం భక్తులందరికీ ఈ దర్శన భాగ్యం కల్పిస్తామని ఆలయ ఈఓ త్రినాథరావు తెలిపారు.

రత్నగిరిపై చురుకుగా ఏర్పాట్లు

అన్నవరం: సత్యదేవుడిని ఉత్తర ద్వారం గుండా భక్తులు దర్శించేందుకు ప్రత్యేక క్యూలు ఏర్పాటు చేస్తున్నారు. సత్యదేవుడిని పాలకడలిలో శేషశయ్యపై పవళించే శ్రీమహావిష్ణువుగా, అనంతలక్ష్మీ సత్యవతీదేవి అమ్మవారిని శ్రీమహాలక్ష్మిగా అలంకరిస్తారు. స్వామి, అమ్మవార్ల వేదికను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. ఆ రోజు తెల్లవారుజామున 4 గంటలకు స్వామివారికి పంచహారతులు సమర్పిస్తారు. తెల్లవారుజామున 5 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ మాత్రమే ఉత్తర ద్వార దర్శనం కల్పించాలని నిర్ణయించగా.. దీనిని సాయంత్రం 5 గంటల వరకూ పెంచారు. ఉదయం 11 గంటలకు స్వామి, అమ్మవార్లను వెండి రథంపై ప్రాకారంలో ఊరేగిస్తారు. రాత్రి 7 నుంచి వెండి గరుడ వాహనంపై స్వామి, అమ్మవార్లను గ్రామంలో ఊరేగిస్తారు. ముక్కోటి వేడుకలకు విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతిని దేవస్థానం చైర్మన్ ఐవీ రోహిత్, ఈఓ సత్యనారాయణమూర్తి శనివారం ఆహ్వానించారు. ఈ సందర్భంగా దేవస్థానానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలను వివరించారు. ఉత్తర ద్వార దర్శనానికి విశాఖ శారదా పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి వస్తారని అధికారులు తెలిపారు. కాగా, ముక్కోటి ఏకాదశి నాడు వీఐపీల ఉత్తర ద్వార దర్శన సమయంలో కూడా సామాన్య భక్తులకు యథావిధిగా దర్శనం కల్పించాలని ఉప ముఖ్యమంత్రి, దేవదాయ, ధర్మదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ఆదేశించారు. భక్తులకు విస్తృత ఏర్పాట్లు చేయాలని, ప్రసాదం, అన్నపానీయాలకు లోటు లేకుండా చూడాలని స్పష్టం చేశారు.

అంతర్వేదిలో..

సఖినేటిపల్లి: ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా అంతర్వేది లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో సోమవారం ఉత్తర ద్వార దర్శనం కల్పిస్తున్నట్టు అసిస్టెంట్ కమిషనర్ వి.సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 6.30 గంటల నుంచి ఉత్తర ద్వార దర్శనాలకు ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు.



ద్వారకా తిరుమలలో విద్యుద్దీప కాంతులీనుతున్న శ్రీవారి ఆలయ రాజగోపురాలు

అంతర్జాతీయ సాంస్కృతికోత్సవాల్లో
కోనసీమ గరగ, వీరనాట్యం



ఢిల్లీలో ఉత్సవాల డైరెక్టర్ ప్రతిభ నుంచి సర్టిఫికెట్, జ్ఞాపిక అందుకుంటున్న ఏసు వెంకట ప్రసాద్

కొత్తపేట: ఇంటర్నేషనల్ ఆర్ట్ ఫెస్టివల్-2022(సాంస్కృతికోత్సవాలు)లో మండలంలోని పలివెల గ్రామానికి చెందిన కొమారిపాటి ఏసు వెంకట ప్రసాద్ నేతృత్వంలోని గరగ, వీరనాట్య బృందాలు ప్రత్యేక ప్రశంసాపత్రం అందుకున్నాయి. కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యాన ఢిల్లీ ఇండియా గేటు వద్ద డిసెంబర్ 28 నుంచి మూడు రోజుల పాటు ఈ ఉత్సవాలు జరిగాయి. దేశ విదేశాల నుంచి సుమారు 2,500 మంది కళాకారులు పాల్గొన్నారు. ఇందులో కొమారిపాటి బృందం ప్రదర్శించిన గరగ, వీరనాట్యాలు నిర్వాహకులు, ప్రేక్షకుల ప్రశంసలందుకున్నాయి. ఉత్సవాల ముగింపు సందర్భంగా ఉత్సవాల ఫౌండర్ డైరెక్టర్ ప్రతిభ ప్రహ్లాద్ చేతుల మీదుగా కొమారిపాటి శుక్రవారం రాత్రి ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందుకున్నారు. గత నెలాఖరులో రాజమహేంద్రవరంలో జరిగిన జగనన్న సాంస్కృతిక స్వర్ణోత్సవాల జోనల్ స్థాయి పోటీల్లో కూడా గరగ నాట్యం విభాగంలో కొమారిపాటి ఏసు వెంకట ప్రసాద్ బృందం, వీరనాట్యం విభాగంలో కొరివి సత్తిబాబు బృందం ప్రథమ స్థానంలో నిలిచాయి. తద్వారా కొమారిపాటి గరగ నాట్యం ఈ నెల 19, 20 తేదీల్లో విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై, ఉత్తమ ప్రదర్శనగా నిలిచింది. కోనసీమ కళా ఖ్యాతిని ప్రపంచానికి చాటిన ఏసు వెంకట ప్రసాద్‌ను, బృంద సభ్యులను ప్రముఖ శిల్పి, ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల కళాస్రవంతి సంగీత, వాయిద్య, కృత్య కళాకారుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడు డి.రాజ్‌కుమార్ వుడయార్, కళాసాహితి అధ్యక్షుడు పెన్మెత్స హరిహర దేవళరాజు, ప్రధాన కార్యదర్శి గిడ్డి సుబ్బారావు, సభ్యులు నటరాజ కళాసమితి అధ్యక్షుడు నల్లా సత్యనారాయణమూర్తి అభినందించారు.

వెంకన్న ఆలయంలో ముక్కోటి ఏర్పాట్లు

అమలాపురం టౌన్: ముక్కోటి ఏకాదశి సందర్భంగా సోమవారం స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్‌పర్సన్ దూడల వెంకట విరీతాదేవి తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె, ధర్మకర్తలు మాట్లాడారు. సుమారు 30 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని వివరించారు. సోమవారం తెల్లవారుజాము నుంచే స్వామివారి దర్శనాలకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. విలేకర్ల సమావేశంలో ఆలయ కార్యనిర్వహణాధికారి దూనబోయిన సాయిబాబు, పట్టణ వైఎస్సార్ సీపీ యువజన అధ్యక్షుడు దూడల ఫణి తదితరులు పాల్గొన్నారు.



ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లను వివరిస్తున్న చైర్‌పర్సన్ విరీతాదేవి, ధర్మకర్తలు

కొబ్బరి రైతు, డ్రైవర్‌పై లారీ యూనియన్ సభ్యుల దాడి

- 20 మందిపై కేసు
- పోలీసుల అదుపులో ఏడుగురు

మామిడికుదురు: కొబ్బరి లోడింగ్, అన్‌లోడింగ్ విషయంలో ఏర్పడిన వివాదం చినికి చినికి గాలివానగా మారింది. కొబ్బరి రైతులు, లారీ యూనియన్ ప్రతినిధుల మధ్య ఏర్పడిన ఈ వివాదం ఏర్పడింది. పాశర్లపూడి బాడవలో లారీ యూనియన్ ప్రతినిధులు తమపై దాడి చేశారంటూ గెద్దాడకు చెందిన రైతు, లారీ యజమాని నేదూరి సుబ్రహ్మణ్యం, విజయవాడ కృష్ణలంకకు చెందిన లారీ డ్రైవర్ కొమ్మె రమేష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీని ఆధారంగా పోలీసులు 20 మంది లారీ యూనియన్ ప్రతినిధులపై శనివారం కేసు నమోదు చేశారు. నగరం ఎస్సై ఎస్కే జానీ బాషా కథనం ప్రకారం.. ఉభయ గోదావరి జిల్లాల లారీ యూనియన్ కొన్ని రోజులుగా సమ్మె చేస్తోంది. పండగ సీజన్ కావడంతో యూనియన్‌లో సభ్యత్వం లేని లారీలను విజయవాడ నుంచి తీసుకువచ్చారు. వాటిలోకి కూలీలు కొబ్బరి కాయలు ఎగుమతి చేస్తున్నారు. ఇంతలో సమ్మె చేస్తున్న లారీ యూనియన్ ప్రతినిధులు అక్కడకు చేరుకుని లోడింగ్‌ను అడ్డుకున్నారు. తాము యూనియన్‌లో సభ్యులం కాదని, సమ్మెతో తమకు సంబంధం లేదని నేదూరి సుబ్రహ్మణ్యం, డ్రైవర్ కొమ్మె రమేష్ చెప్పారు. దీంతో యూనియన్ ప్రతినిధులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఇక్కడ లోడు పూర్తయిన అనంతరం సుబ్రహ్మణ్యం, రమేష్‌లు లారీని పాశర్లపూడి బాడవకు తీసుకువెళ్లారు. అదే సమయంలో మరి కొంత మందిని వెంట పెట్టుకుని లారీ యూనియన్ ప్రతినిధులు అక్కడకు చేరుకున్నారు. లారీని నిలుపు చేసేందుకు ప్రయత్నించారు. డ్రైవర్ రమేష్ లారీని ముందుకు తీసుకు వెళ్లేందుకు ప్రయత్నించగా.. అతడిని డ్రైవర్ సీటు నుంచి బయటకు లాగి, దాడి చేశారు. రైతు, లారీ యజమాని సుబ్రహ్మణ్యంపై కూడా దాడికి దిగారు. లారీ టైర్లలో గాలి తీసేసి, వాల్‌నెక్‌లు ధ్వంసం చేశారు. సమాచారం తెలిసిన పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. గాయపడిన బాధితులను రాజోలు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, లారీ యూనియన్‌కు చెందిన ఏడుగురిని అదుపులోకి తీసుకుని కేసు విచారణ చేపట్టామని ఎస్సై చెప్పారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Automobiles

VEHICLES FOR SALE
■ 2003 మోడల్ ALTO (ఆల్టో) మారుతి కారు లైఫ్‌టాక్స్ కట్టినది. పవర్ స్టీరింగ్ A.C, మంచి కండిషన్ కారు అమ్మకమునకు కలదు. KKD. Ph : 94921 23355 [V- 1664]

Education

TUTION
■ ఇంటర్, డిప్లమో, బి.టెక్ ఫెయిల్ అయిన వారికి 100% పాస్ ట్యూషన్ స్పెషల్ బ్యాచెస్ & స్పోకెన్ ఇంగ్లీష్ కంప్యూటర్ ఆల్ కోర్సెస్ బి.టెక్ అకాడమీ, రాజమండ్రి. ✆ : 92472 46181 [R-868]

Real Estate

REAL ESTATE
■ కాకినాడ, వీధిగలో ప్రక్క ప్రక్కనే ఉన్న రెండు 164 చ॥గజాలు (28X53), ఈస్ట్ ఫేసింగ్‌లో గల స్థలాలు అమ్మకమునకు కలవు. చ॥గజం. 15,500. ఫోన్: 94937 07906 [V-1675]

■ పిఠాపురం కుక్కుటేశ్వర స్వామి గుడి దగ్గరలో F.K. పాలెం సెంటర్ నందు KUADA LAYOUTలో సైట్స్ అమ్మకంనకు కలవు. సంప్ర : 7386089089, 9951554477. [C-789480]

పొలం అమ్మకం
■ రామచంద్రపురం మండలం చోడవరం గ్రామం ఆనుకుని 2 బోర్లు, చెరువు, చావిడిగల 3 పంటలు పండే 11 ఎ॥లు వరి పొలం అమ్మకం. సెల్ : 95050 53753 [R-875]

COMMERCIAL SPACE FOR SALE
■ చింతలపూడి- గంటావారివీధిలో 40 అ॥ రోడ్‌కు ఆనుకొని L బిట్ 2266 గ॥ల్లో పూర్తిస్థాయి షెడ్డు, ఫ్లోరింగ్, 35HP కరెంట్ వసతులు గలది అమ్మకము. సంప్ర॥ 91333 33601, 98664 27200. [C-789496]

FLAT FOR SALE
■ RJY కొంతమూరు ప్రకాశం ఎంప్లాయిస్ కాలనీ 60Ft రోడ్‌లో రెడి టు ఆక్యుపై 2 BHK ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. ✆ : 95333 33244, 81434 34369 [R-5447]

■* రాజమండ్రిలో 166 గజాలు ఇండివిడ్యువల్ హౌస్ 36 లక్షలు * 2 BHK FLAT, 1200 Sft 30 లక్షలకే * RUDA లో స్థలం అగ్రిమెంట్‌పై Honda Activa Free ✆ : 97044 25384 [R-4983]

■ కాకినాడ బుర్రావారి వీధి, సూర్యనారాయణ పురంలో 2వఫ్లోర్‌లో 2BHK & 1BHK-3No, టెర్రస్‌లో 1BHK & ఎక్స్‌టెన్షన్ రైట్స్‌తో అమ్మకం, సెల్ : 9948289038, 9398977817 [G-5793]

■ కాకినాడ, గాంధీనగర్ మాధవరావు వీధిలో (పాత పోస్టాఫీసు వీధి) A.M. స్వామి ప్యారడైజ్ ఫామ్స్ అపార్ట్‌మెంట్‌నందు 3BHK 1800 Sft. & 1856 Sft. ఈస్ట్ ఫేసింగ్ ఫ్లాట్స్ (ఫ్లోర్‌కు 2 మాత్రమే) కార్ పార్కింగ్‌తో అమ్మకము. Ready to Occupy. ✆ : 94401 77259 [R-344]

HOUSE FOR SALE
■ రాజమండ్రి సిటీ, తుమ్మలావ సాంబశివరావు పేట, 6వ వీధి, #20-22-12లో 200 + చ॥గలలో 3 పోర్షన్ల డాబా అమ్మకం కలదు. Cont: 99634 17965, 83096 81184 [R-4974]

■ రాజమండ్రి వి.ఎల్.పురం చక్రధర హాస్పిటల్ ఆనుకొని వున్న డో.నెం .85-9-11/4లో గల 303 చ॥గ॥లో గల W/F బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ : 98493 99015 [R-5465]

SITE FOR SALE
■ కాకినాడ-సామర్లకోట మధ్య మాధవపట్నం సత్యనారాయణ నగర్ ఎలిమెంటరీ స్కూల్ వెనుక 247 చ॥గ ల S/F స్థలం అమ్మబడును. Cont ✆ : 98664 23223, 97059 58772 [R-1580]

■ రాజమండ్రి - బొమ్మూరు - రాజోలురోడ్ Govt Polytechnic ప్రక్క సందులోగల Bapi Raju Layout నందు 406 చ॥గ॥ East - South Facing స్థలం అమ్మకమునకు కలదు. ✆ : 63030 10781, 73823 35388 [R-928]

PLOT FOR SALE
■ RJY రాజానగరం పడిశేలరులో కార్తికేయ డెవలపర్స్ & రిసార్ట్స్ వారి న్యూ మెగా గుడా అప్రూవల్ లే అవుట్స్ నందు గజం కేవలం 6000/-లకే ఈ అవకాశం కొద్దిరోజులు మాత్రమే. సంప్ర: ✆ : 98666 25669, 9177721888 [R-5434]

■ కాకినాడకి అచేదులో 100 గజాల నుండి ఇండ్ల స్థలములు అమ్మకానికి కలవు. గజం కేవలం రూ.7,999/-. కాకినాడ గవర్నమెంట్ హాస్పిటల్ నుండి 5 కి.మీ మాత్రమే. ✆ : 99599 94804, 95423 77377 [R-357]

■ విజయవాడ దగ్గరలో పెనమలూరు, ఈడుపుగల్లు, కంకిపాడు గ్రామాలలో జనచైతన్య, లింగమనేని వెంచర్స్‌లో ప్లాట్స్ మార్కెట్ ధరకి కొనబడును. ఫోన్: 98484 32502 P [V-1683]

■ కాకినాడ అయోధ్యనగర్ నందు 1100 చ॥గ॥ స్థలం & సాంబమూర్తినగర్ నందు 330 చ॥గ॥ స్థలం అతి తక్కువ ధరకు అమ్మబడును. ఫోన్: 73969 98125 [V-5579]

■ రాజమండ్రి, శ్యామలనగర్, ఓంకార్ స్ట్రీట్‌లో 200చ.గజాలు, North Facing ప్లాట్ క్లియర్ టైటిల్‌తో అమ్మకానికి కలదు. సంప్ర. : 9370600475. [HA-10012]

■ Plot for Sale 308 sq. yds North facing Teachers colony near NH 216A, Tanuku W.G.Dist Ap call : 9347237673 [HA-90352]

TO-LET
■ RJY తాలూకా ఆఫీసు ఎదురుగా మెయిన్ రోడ్‌కు చేర్చి RSN కాంప్లెక్స్‌లో గ్రౌండ్‌ఫ్లోర్ షోరూమ్‌లకు, షాపులకు 1st ఫ్లోర్ ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. ✆ : 0883-2444222 [R-5457]

Services

BUSINESS OFFER
■ ప్రముఖ ట్రేడింగ్ కంపెనీలో తక్కువ ఇన్వెస్ట్ చేసి డైలీ ఆదాయం పొందండి. సంప్ర: 6300982038 [H-787416]

■ INDIAN Stock Marketలో Trading చేస్తూ ప్రతిరోజు రూ.5,000/- సంపాదించాలను కొంటున్నారా! అయితే సంప్ర : 60096 48023 [V-2446]



GOLD FINANCE
■ బంగారం బ్యాంకుల్లో, ప్రైవేట్ సంస్థల్లో తనఖాలో ఉన్నవి విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువుతో, తనఖా ఇవ్వబడును. ✆ : 81795 84939 [R-5467]

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-786652]

ASTROLOGY
■ కేరళ మాంత్రిక సాయి స్వరూప జోతిష్య ప: వి. అయ్యప్పన్ (స్త్రీ/పు) వశీకరణం, సంతాన, ఉద్యోగ, ప్రేమ వివాహం, సతి-పతి కలహం, ప్రేమలో మోసపోవడం ఏలాంటి గుప్త కష్టకర నిగూఢ సమస్యలకు శాశ్వత పరిష్కారం. సంప్ర॥ 9008429340 [Y-746944]

HEALTH CARE
■ మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరగడానికి, జాయింట్ పెయిన్స్, షుగర్స్‌కు. రాజమండ్రి : (ఇంతకు ముందు మెట్రోలాడ్జి) ఇప్పుడు Same కేంప్ "శ్రీ సాయిబ్లీ లాడ్జిలో మందులు" SVG మార్కెట్ రోడ్, ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురుగా, ప్రతీ నెల 3, 17 తేదీల్లో మందులు [V- 2524]

OLD AGE HOME
■ కేర్ పెయిడ్ ఓల్డ్ ఏజ్ సీనియర్ సిటిజన్ హౌస్ : కాకినాడలో నూతనప్రారంభం. A/C, Non A/C రూమ్స్, వెజ్&నాన్‌వెజ్ ఫుడ్, వాకింగ్ ట్రాక్ & స్విమ్మింగ్ పూల్ ప్రశాంతమైన వాతావరణంలో మీ కేర్ మా బాధ్యత, 24x7 డాక్టర్ పర్యవేక్షణలో ✆ : 73066 35539 [R-336]

MUSIC
■ గాత్రం, వీణ, ఫ్లూట్, వయోలిన్, కీబోర్డ్, గిటార్, తబలా, రిథమ్‌ప్యాడ్స్, జాజ్ డ్రమ్స్ మొ॥ నేర్పబడును. ఆన్‌లైన్ క్లాసులు SPS మ్యూజిక్ అకాడమీ, కాకినాడ, భానుగుడి సెంటర్, రాజమండ్రి, దానవాయిపేట, అమలాపురం, గణపతి థియేటర్ దగ్గరలో. ✆ : 94414 48920 [R-5441]

TOURS & TRAVELS
■ కాకతీయ హాలిడేస్ గంగా పుష్కరాలు గంగోత్రి 7 రోజులు 20 ఏప్రిల్ / గంగా పుష్కరాలు హరిద్వార్ నేపాల్ 12 రోజులు 17 ఏప్రిల్ / గంగా పుష్కరాలు వారణాసి 12 రోజులు14ఏప్రిల్. Ph: 9716179357 [HA-89353]

Wanted

■ Experienced, Qualified Female Teachers to teach 4th all subjects Telugu High School Sadhana High School, Tilak St., Kakinada ✆ : 98482 26333 [R-369]

■ రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో అమెజాన్ ప్రొడక్ట్స్ డెలివరీ చేయడానికి "మహిళలు, పురుషులు అసోసియేట్స్ కావలెను. జీతం : రూ.12000/- + పెట్రోల్ ఇవ్వబడును. ✆ : 083400 86562; 085228 21755 [R-5461]

■ జాబ్స్: సెక్యూరిటీ గార్డులు కావలెను. డ్యూటీ 8 గంటలు. జీతం: 10,000/-, PF + ESI కలదు. ✆ 90005 61353, 94922 36936 [B-755]

■ గార్మెంట్స్‌షాపులో సేల్స్ గర్ల్స్ (రోజుకి 350/-) సేల్స్ బాయ్స్ (రోజుకి 400/-) కావలెను. ఉచిత వసతి + భోజనం. పవన్ ఫ్యామిలీ ఆఫర్‌మాల్, ద్వారకానగర్, వైజాగ్ -16 ఫోన్: 62811 60029, 94408 02456 [V- 424]

■ ప్రముఖ డిటర్జెంట్ కంపెనీకి ఏరియా వారిగా డిస్ట్రిబ్యూటర్స్ మరియు అనుభవం కలిగిన సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర॥ 7729991156, 9848005286 [Y-1052631]

■ కీర్తన హోం కేర్ నందు విజయవాడలో వృద్ధులను, పేషంట్స్ చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు స్త్రీ/పు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16,000/-.6301417750, 9666475924 [G-782496]

■ WANTED TEACHERS Pre-Primary : Mother Teachers, Primary- Eng, EVS, Maths, Higher : Eng, Physics, Biology. Nath Vidyaniketam, Whpp : 96764 24252. [C-789485]

■ రాజమండ్రి కాకినాడ లి॥ సంస్థలకు & బ్రాంచి ఆఫీసుకు లేడి అసిస్టెంట్స్ సూ॥వైజర్స్, గార్డ్స్, హౌస్ కీపింగ్ కొరకు స్త్రీ/పు, హెల్పర్స్, టెక్నికల్ సిబ్బంది కావలెను. జీ: 12 వేలు to 23 వేలు Contact : 94928 33561 [R-5470]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 95736 33520, 90596 33520 [M-1203189]

■ కస్టమర్ కేర్ ఇన్‌ఛార్జ్ - జీతం : 15,000 + రూ.10,000 = రూ.25,000. కంప్యూటర్ నాలెడ్జ్ తప్పనిసరి. Cont: శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్ : హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్ రోడ్, కాకినాడ. [R-176]

■ డ్రైవర్ : లైసెన్స్ బ్యాడ్జి కలిగి అనుభవం కలిగిన వారు కావలెను. సంప్రదించండి. నయన ఐ కేర్, శ్రీనగర్, భానుగుడి, కాకినాడ - 3, ఇంటర్వ్యూ: 2-1-2023 (సోమవారం) మ॥ 11గం॥ నుండి 4 గం॥ వరకు [R-15408]

■ ఇంట్లోపనిచేయుటకు ఆయాలు కావలెను.ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్రదించండి. నయన ఐ కేర్, భానుగుడి సెంటర్, కాకినాడ. ఇంటర్వ్యూ: 2-1-2023 సోమవారం ఉదయం 10.00 గం॥ల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు. [R-15407]

■ జీతం : రూ.15,000+5,000+10,000 "అప్‌డేటెడ్ టెక్నికల్ నాలెడ్జ్" కలిగిన టూ వీలర్ మెకానిక్ కావలెను. Cont: శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్ : హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ. [R-174]

■ హెల్పర్లు కావలెను. జీతం: రోజుకు రూ.600/- నెలకు - రూ.18,000/- మరియు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Cont: శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్ : హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్ రోడ్, కాకినాడ. [R-171]

■ కంప్యూటర్ నాలెడ్జ్ ఉన్న ఇన్‌ఛార్జ్ కావలెను (Gents Only) జీతం : రూ.15,000/- నుండి రూ.20,000/- వరకు. Cont: శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్ : హోండా టూ వీలర్స్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్ రోడ్, కాకినాడ. [R-170]

■ అంజన్న హోమ్‌కేర్‌లో పెద్దవారికి పేషెంట్‌కేర్/ఇంటి/వంటపని చేయుటకు ఆయాలు, వార్డ్‌బాయ్స్, Exp. స్త్రీ/పు/నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 26,000/- వరకు ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd. Ph: 99665 68882, 99634 89661 [HA-789]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటిదగ్గర ఉంటూ పార్ట్ టైం/ఫుల్ టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-776241]

■ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.అనుభవం ఉన్నవారు మాత్రమే సంప్రదించండి. జీతం : రూ.20,000/- నుండి రూ.25,000/- వరకు. Cont: శ్రీ దేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్ : హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్ రోడ్, కాకినాడ. [R-172]

■ Urgent Requirement For A Reputed Company (NUZ CAREER) General Workers, Welders, Plumber, Electrician, Mason, Painters, Packing Hotel / Hospital Cooks, Kitchen Helper's, Cleaners, Waiter's, Delivery Boys, Light & Heavy Drivers, Nurses, Housemaids, Both Male & Female Workers, 10th pass / Fail. Ph : 78010 72347 [V- 6022]

■ కార్తికేయ ఎలక్ట్రికల్ వెహికల్స్: మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్/ మేనేజర్స్ కావలెను. 1)గొల్లప్రోలు, 2)దివిలి, 3)సామర్ల కోట/ పెద్దాపురం, 4)తిమ్మాపురం - కాకినాడ-5, 5) కరప, 6) బిక్కవోలు / రామచంద్రాపురం, యానాం/ తాళ్లరేవు ఏరియాలలో పనిచేయుటకు జీతం+ కమీషన్ కలదు. సామర్లకోట నందు రిసెప్షనిస్ట్ (Female), టెలికాలర్స్ కావలెను. ఇంటర్వ్యూ-1&4, అర్హత: డిగ్రీ send Resume - Email:ID: Karthikeyaevkkd@gmail.com, Ph: 8019232429, 7780443854. [C-1143120]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.